యూనిట్ 4

# 17. హైదరాబాద్

సుజాత : పవన్! ఏ ఊరు వెళ్ళావ్?

పవన్ : హైదరాబాద్ వెళ్లాను.

సుజాత : ఎవరెవరు వెళ్ళారు?

పవన్ : మా అమ్మా, నాన్నా, నేనూ వెళ్ళాం.

సుజాత : అట్లాగా! హైదరాబాదులో ఏం చూశావు మరి?

పవన్ : చాలా చూశాం. మొదటిరోజున జూపార్క్ చూశాం. జూలో ఎన్నో జంతువులు, పక్షులు ఉన్నాయి. సింహాలు, పులులు, ఖడ్గమృగాలు, ఏనుగులు, జిరాఫీలు, కోతులు, జింకలు, తాబేళ్ళు, మొసళ్ళు, నెమళ్ళు, చిలుకలు చూశాం. జిరాఫీ మెడ ఎంతో పొడుగ్గా ఉంటుంది తెలుసా! అడవి దున్నలేమో చాలా బలంగా ఉన్నాయి.

సుజాత : జూ అంటే జంతుప్రదర్శనశాల కదా! అన్ని రకాల జంతువులూ ఉంటాయా మరి?



సాలార్‌జంగ్ మ్యూజియం

పవన్ : ఔను! హైదరాబాదులో పురావస్తు ప్రదర్శనశాల ఉంది. "సాలార్‌జంగ్ మ్యూజియం" కూడా ఉంది. సాలార్‌జంగ్ మ్యూజియంలో ఎన్నో శిల్పాలు, చిత్రాలు, బొమ్మలు ఉన్నాయి. మన పూర్వులు ఉపయోగించిన కత్తులు, తుపాకులు మొదలైన ఆయుధాలు ఉన్నాయి. రాజులు వాడిన కుర్చీలు, బల్లలు కూడా ఉన్నాయి.

సుజాత : పవన్! సాలార్‌జంగ్ మ్యూజియంలో నీకు బాగా నచ్చిన వస్తువేమిటి?

పవన్ : గంటలు కొట్టే గడియారం. ఈ గడియారంలో ఒక తలుపు ఉంది. ప్రతి గంటకూ ఒక మనిషి బొమ్మ తలుపు తెరుచుకొని బయటకు వస్తుంది. గంటలు కొట్టి మళ్ళీ లోపలికి వెళుతుంది.

సుజాత : విచిత్రంగా ఉంది. ఇంకా ఏం చూశారు?



SCERT Republished



హుస్సేన్ సాగర్

పవన్ : హుస్సేన్ సాగర్‌కి వెళ్ళాం. హుస్సేన్ సాగర్‌లో పెద్ద బుద్ధవిగ్రహం ఉంది.

సుజాత : అలాగా! ఇంకా ఏమిటి?

పవన్ : హుస్సేన్ సాగర్ పక్కనే లుంబినీ పార్కు ఉంది. సచివాలయం, తెలుగుతల్లి విగ్రహం, బిర్లా వారి వెంకటేశ్వర స్వామి మందిరం, రవీంద్ర భారతి, అసెంబ్లీ హాలు, పబ్లిక్ గార్డెన్స్ అన్నీ దగ్గర దగ్గరగానే ఉన్నాయి.

సుజాత : అవన్నీ చూశావా! చార్మినార్ భలే బాగుంటుందట కదూ!



బిర్లా మందిరం

పవన్ : ఔను. చార్మినార్ నాలుగు రోడ్లమధ్య కూడలిలో ఉంది. దానికి నాలుగు గోపురాలు ఉన్నాయి. పక్కనే మక్కా మసీదు ఉంది. వీటిని నాలుగు వందల సంవత్సరాల కిందట కట్టారట. చివరి రోజున గోల్కొండ కోట కూడా చూశాం. అందులో రామదాసు చెరసాల ఉంది. కోటలో కింద ద్వారం ముందర చప్పట్లు కొడితే ఆ శబ్దం దూరంగా కొండమీది భవనంలో వినిపిస్తుంది. కోటలో భవనాలు చాలావరకు శిథిలమైపోయాయి. నాకు చాలా బాధ కలిగింది.



మక్కా మసీదు

సుజాత : నిజమే! బాధ కలగదా మరి! నువ్వు హైదరాబాదును గురించి చెపుతూఉంటే నాకు కూడా చూడాలనిపిస్తూంది. మా నాన్నగారిని హైదరాబాదు తీసుకువెళ్ళమని అడుగుతాను.

పవన్ : ఔను, హైదరాబాదు తప్పకుండా చూడవలసిన నగరమే.

© SCERT not to be republished



# ఇవి చేయండి



## I వినండి – మాట్లాడండి



(అ) పాఠం చిత్రంలో ఏమేమి ఉన్నాయి? వాటిని గురించి మాట్లాడండి.

(ఆ) మీ రెప్పుడైనా ఊరికి / జాతరకు వెళ్లారా? అక్కడ ఏమేమి చూశారో చెప్పండి?

(ఇ) హైదరాబాదులో పవన్ చూసిన విశేషాలు చెప్పండి.

(ఈ) ఈ పాఠంలో పవన్ ఏ ఏ జంతువులను, పక్షులను చూశాడో చెప్పండి. వాటిని గురించి తెలపండి.

(ఉ) గంటల కొట్టే గడియారాన్ని గురించి చెప్పండి.

## II చదవండి



(అ) హుస్సేన్ సాగర్, చార్మినార్, ఇలా ‘ ్ ’ (పొల్లు) ఉన్న మరికొన్ని అక్షరాలు గల పదాలు పాఠంలో ఉన్నాయి. వాటిని గుర్తించి చెప్పండి. వాటి కింద గీతలు గీయండి.

(ఆ) కింది పదాలను పాఠంలో గుర్తించి అవి ఉన్న వాక్యాలు చదవండి.

ప్రదర్శనశాల మనిషి బొమ్మ చెరసాల జూపార్కు భవనాలు

(ఇ) కింది పదాలలోని అక్షరాలు తారుమారు అయ్యాయి. పాఠం ఆధారంగా వాటిని సరిచేసి రాయండి.

ఉదా: రాబాహైదదు – హైదరాబాదు

1) నార్మిచారు – ____________

2) బిలుంపార్కునీ – ____________

3) డియారంగ – ____________

4) తవానుహశాదు – ____________

5) బంక్ట్యాండ్ – ____________

(ఈ) పాఠం చదివి, కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) పవన్ మొదటి రోజున ఏమేమి చూశాడు?

____________________________________

____________________________________

____________________________________

____________________________________

© SCERT not to be republished

2) గోల్కొండ కోటలో ఉన్న ప్రత్యేకత ఏమి?



______________________________

______________________________

______________________________

3) హైదరాబాదులో చూడదగిన ప్రదేశాలను రాయండి.

______________________________

______________________________


______________________________

## III రాయండి





**(అ) కింది ఆధారాలతో వాక్యాలు రాయండి.**




ఉదా: హైదరాబాద్‌లో చార్మినార్ ఉంది.

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

© SCERT not to be republished

(అ) మీరు చూసిన ఏదయినా ఒక ఊరిని గురించి, అక్కడి విశేషాలను గురించి సొంతమాటల్లో రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

## IV పదజాలాభివృద్ధి

**(అ) పాఠంలో ఉన్నవీ, మీకు తెలిసినవీ 3, 4, 5, 6 అక్షరాలున్న పదాలను పట్టికలో రాయండి.**

| వ. సం. | మూడక్షరాలవి | నాలుగక్షరాలవి | ఐదక్షరాలవి | ఆరక్షరాలవి |
|---|---|---|---|---|
| ఉదా: 1 | జిరాఫి | గడియారం | రుద్రమదేవి | శాతవాహనుడు |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |
| 6 | | | | |
| 7 | | | | |
| 8 | | | | |

**(ఆ) కింది పదాలలో, సంబంధంలేనివాటికి "◯" చుట్టండి.**

| | | | |
|---|---|---|---|
| ఉదా: 1) కుర్చీలు | బల్లలు | మేజాలు | (చిలుకలు) |
| 2) జింకలు | ఆవులు | పుస్తకాలు | పులులు |
| 3) కాకి | గద్ద | కోడి | కుక్క |
| 4) హుస్సేన్ సాగర్ | హైదరాబాదు | చిత్తూరు | చార్మినార్ |
| 5) పెన్ను | పెన్సిలు | గడియారం | బలపం |

© SCERT not to be republished

**(ఇ) పాఠంలో చదివినవాటిని, మీకు తెలిసినవాటిని కింది పట్టికలో రాయండి.**

| | పక్షులు | జంతువులు | వస్తువులు |
|---|---|---|---|
| ఉదా: | చిలుకలు | జింకలు | బొమ్మలు |
| | ________ | ________ | ________ |
| | ________ | ________ | ________ |
| | ________ | ________ | ________ |
| | ________ | ________ | ________ |
| | ________ | ________ | ________ |

## V భాషను గురించి తెలుసుకుందాం



**(అ) కింది వాక్యాలు చదవండి.**

- జయ మెదక్ వెళ్ళింది.
- భారతం ప్రాచీన గ్రంథం.
- బస్సు విశాఖపట్నం వెళ్ళింది.
- చెట్టు ఎవరు ఎక్కారు?
- పిల్లి పాలు తాగింది.

గీత గీసి ఉన్న పదాలను చదవండి. పేర్లను తెలియజేసే పదాలను **'నామవాచకాలు'** అంటారు. ఇలా పేర్లను తెలిపే మరికొన్ని పదాలను రాయండి.

ఉదా: విజయ ________ ________

________ ________ ________

**(ఆ) పాఠంలోఉన్న నామవాచకాలను గుర్తించి రాయండి.**

________ ________ ________ ________

________ ________ ________ ________

© SCERT not to be republished

## VI సృజనాత్మక వ్యక్తీకరణ



(అ) పాఠంలోని సుజాత, పవన్‌ల లాగ సంభాషించండి. నాటకీకరణ చేయండి.

(ఆ) చార్మినార్ బొమ్మను గీయండి. రంగులు వేయండి. దాన్ని గురించి రాయండి.

## VII ప్రశంసాపూర్వకమయిన పనులు / ప్రాజెక్టుపనులు



(అ) మీ జిల్లాలోని చూడదగిన స్థలాలను గురించి కింది పట్టికలో నమోదు చేయండి. తరగతిలో ప్రదర్శించండి.

| ఊరి పేరు | చూడదగిన స్థలం, అంశాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

© SCERT not to be republished



### నేనివి చేయగలనా?



1. పాఠంలో ఉన్న చిత్రాన్ని గురించి మాట్లాడగలను. పాఠం సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలను. — ఔను / కాదు
2. సంభాషణలను ధారాళంగా చదవగలను. ప్రశ్నలకు జవాబులు రాయగలను. — ఔను / కాదు
3. ఆధారాలు ఇస్తే వాక్యాలు రాయగలను. ఇచ్చిన అంశంపై సొంతమాటల్లో రాయగలను. — ఔను / కాదు
4. పాఠం ఆధారంగా నాటకీకరణ చేయగలను. చార్మినార్ బొమ్మగీసి దాన్ని గురించి రాయగలను. — ఔను / కాదు

**యూనిట్ 4**

# పిసినారి వర్తకుడు - రైతు

**చదువు - ఆనందించు**

ఒక ఊళ్ళో రాజయ్య అనే ఒక వర్తకుడు ఉండేవాడు. అతను చాలా పిసినారివాడు. అతను ఒక సారి వరహాలతో నిండిన తన సంచిని పోగొట్టుకున్నాడు. చాలా బాధపడ్డాడు. తిన్నది ఏదీ రుచించేది కాదు. పడుకొంటే నిద్రపట్టేది కాదు. ఏ పనిలో ఉన్నా అదే గుర్తుకువచ్చేది. చివరకు ఒక నిర్ణయానికి వచ్చి సర్పంచిగారికి తన బాధ చెప్పుకొన్నారు. అప్పుడు "రాజయ్యగారి వరహాల సంచిని తెచ్చి ఇచ్చినవారికి పది వరహాలు బహుమతిగా ఇస్తారొహోయ్!" అని సర్పంచిగారు చాటింపు వేయించారు.

కొంతకాలం తరవాత ఒక రైతు, తనకు వరహాల సంచి దొరికిందని చెప్పి రాజయ్యకు తెచ్చి ఇచ్చాడు. వర్తకుడు సంచి విప్పి వరహాలను లెక్కపెట్టాడు. అందులో ఉన్న వంద వరహాల లెక్క సరిగా ఉంది. "ఓహో! ఎలాగూ పది వరహాలు బహుమతిగా ఇస్తానని ముందుగానే సంచిలోంచి తీసుకున్నావా?" అని రాజయ్య రైతుతో అన్నాడు. అందుకు రైతు కంగారుపడుతూ, "లేదు... లేదు... అసలు నేను సంచి విప్పలేదు. నాకు ఎలా దొరికిందో అలాగే తీసుకొని వచ్చాను," అన్నాడు. కాని షావుకారు రైతుమాటలు నమ్మలేదు. దీన్ని గురించి ఇద్దరూ చాలాసేపు వాదులాడారు. చివరికి ఇద్దరూ కలిసి రాజు గారి దగ్గరికి వెళ్లారు. జరిగిన విషయం చెప్పారు.

రాజు ఇద్దరి వాదననూ విన్నాడు. సంచిని తెప్పించారు. సంచి మూతి విప్పి వరహాలను కిందపోసి ఇద్దరినీ లెక్కపెట్టమన్నాడు. ఇద్దరూ లెక్కించారు. వంద వరహాలూ ఉన్నాయి. రాజయ్యతో రాజు ఇలా అన్నాడు. "నీ సంచిలో నూటపది వరహాలు ఉన్నాయన్నావు, కాని ఇందులో నూరు వరహాలే ఉన్నాయి. కాబట్టి ఇది నీ సంచీ కాదు. నీ సంచి కోసం మళ్ళీ చాటింపువేయిద్దాం!" అని చెప్పి రైతు చేతిలో ఆ సంచీ పెట్టి అతన్ని తీసుకుపొమ్మన్నాడు. రాజయ్య కంగుతిన్నాడు. బాధను మింగలేకా, కక్కలేకా తల వేలాడేసుకొని ఇంటిమొహం పట్టాడు.

© SCERT not to be republished